ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 13TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 253 COST : 3\- KHAMMAM, TELANGANA


శనివారం 13 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 253 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఈశ్వరాచారి కుటుంబానికి 5లక్షల చెక్కు అందచేత

హైదరాబాద్,డిసెంబర్12 బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తాత్కాలికంగా అవరోధాలు ఎదురైనా దీనిని అధిగమిస్తామన్న విశ్వాసం ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతాం.. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. జగద్గిరిగుట్టలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి తదితరులు పరామర్శించారు. ఈశ్వర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

## నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్



- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్

హైదరాబాద్,డిసెంబర్12 (అక్షరం న్యూస్) ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్

## కొనసాగుతున్న కర్నాటకం



బెంగళూరు,డిసెంబర్12 (అక్షరం న్యూస్) కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో

మిగతా 2వ పేజిలో..



## హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్..

### సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ

హైదరాబాద్,డిసెంబర్12 (అక్షరం న్యూస్)

నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత

మిగతా 2వ పేజిలో..



## కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

### సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు

ముంబై,డిసెంబర్12 (అక్షరం న్యూస్)

కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూ శారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసం లో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర

మిగతా 2వ పేజిలో..

## పెట్టుబడులకు అవకాశం

- ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు
- ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం
- జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ

హైదరాబాద్,డిసెంబర్12 (అక్షరం న్యూస్)


ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణ లో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయ ని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని

మిగతా 2వ పేజిలో..

# దేశంలో రెండు దశల్లో జన కుల గణన

- రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, డిసెంబర్12 (అక్షరం న్యూస్)



చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే

మిగతా 2వ పేజిలో..

## తప్పడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా
- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్12 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణా మం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్ పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిం ది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,డిసెంబర్12 తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయిన

మిగతా 2వ పేజిలో..

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

➢ మొదటి పేజి తరువాయి

తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పు చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా.

వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

➢ మొదటి పేజి తరువాయి

కులగణన చేస్తామని చెప్పారు. ఈ పక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన పక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ పక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్‌ఆర్‌ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది. కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- **ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి**
- **పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

హైదరాబాద్,డిసెంబర్12 తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## పెట్టుబడులకు అవకాశం

➢ మొదటి పేజి తరువాయి

భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ఓఐ టూల్స్?జ్ఞీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళు ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

➢ మొదటి పేజి తరువాయి

హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్గకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

## కొనసాగుతున్న కర్నాటకం

➢ మొదటి పేజి తరువాయి

కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తోన్న తరుణంలో ఈ బల ప్రదర్శనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## భార్యాభర్తల మధ్య గొడవలు


## మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

పటాన్‌చెరు,డిసెంబర్12 (అక్షరం న్యూస్)

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్థలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## 75లోకి అడుగిడిన తలైవా రజనీకాంత్.. ప్రధాని మోడీ ప్రత్యేక అభినందనలు

చెన్నై,డిసెంబర్12 (అక్షరం న్యూస్)



సూపర్ స్టార్ రజనీకాంత్ శుక్రవారం 75వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తలైవాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం రజనీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. '75వ పుట్టిన రోజు సందర్భంగా తిరు రజనీకాంత్‌జీకి శుభాకాంక్షలు. ఆయన నటన ఎన్నోతరాలుగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. తన స్టైల్‌తో ఎన్నో ప్రశంసలు పొం దారు. విభిన్న పాత్రలు చేస్తూ సినిమా ఇండస్ట్రీలో శాశ్వత స్థానాన్ని సొంతం చేసుకు న్నారు. 75వ పుట్టినరోజు చేసుకుంటోన్న సంవత్సరంలోనే ఆయన ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తికావడం విశేషం. ఆయన ఇలానే మంచి ఆరోగ్యంగా ఉంటూ ప్రేక్షకులను అలరించాలనిదేవుడిని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

➢ మొదటి పేజి తరువాయి

ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

## ఖురాన్ బోధనలు మానవులందరికీ ఋజుమార్గం చూపుతాయి

- షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 12 / అక్షరం న్యూస్ –
పుట్టిన ప్రతి మనిషికి మరణం తథ్యం. ఈ చావు పుట్టుకల మధ్య జీవితం ఎందుకో వివరించే దైవ ఆదేశాల గ్రంథం చూపిన మార్గంలో జీవించినప్పుడే మోక్షం లభిస్తుందని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం నమాజ్ సందర్భంగా స్థానిక గణేష్ టెంపుల్, మెదర్ బస్తీ లోని" మస్జీద్ ఏ వహీద్ " లో ఆయన మాట్లాడుతూ, సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని సమస్త మానవాళి ఆయన దాసులని, సాటి మనష్యులతో మంచితనం తో వ్యవహరించినప్పుడే దైవ కృప లభిస్తుంది అని అన్నారు.కాలం తో పాటు మనిషికి లభించిన జీవిత గడవు కూడా కరిగిపోతుంది అని, బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం, చివరికి మరణం. ఆ మరణానికి ముందే లభించిన జీవిత గడువును ఖురాన్ బోధనలకు అణుగుణంగా మంచి పనులు చేయడం లో తొందర పడాలి అని అన్నారు.తల్లితండ్రుల పట్ల, పొరుగు వారి పట్ల, బంధువుల పట్ల మంచితనం తో వ్యవహారించాలని, నిరుపేద, బాటసారులు, అనాధలను ఆదుకోవాలని ఖురాన్ బోధిస్తుంది అని అన్నారు.అనుక్షణం స్వార్థం, కల్మషం లేకుండా, ప్రేమ ఆప్యాయత అనురాగాలతో జీవిస్తే మోక్షం లభిస్తుందని ప్రవక్త ముహమ్మద్ ( స) తెలిపినట్లు జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమాత్ కొత్త గూడెం అధ్యక్షుడు షారుఖ్ యజ్దానీ. గాజీ సలావుద్దీన్, యూసుఫ్ ఖాన్, జబ్బార్ సాబ్, మస్జీద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / డిసెంబర్ 12 / అక్షరం న్యూస్ –
కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచ మండలంలో గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల సందర్భముగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి , టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసినట్టు ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్వాల. శ్రీనివాసరావు, కోనేరు.చిన్ని, ఊకంటి గోపాలరావు, జాలె.జానికిరెడ్డి, పెద్దమ్మతల్లిగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి. ముత్తయ్య, కొండెం. వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టూత్‌బ్రష్‌ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలివే..!

అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### సాఫ్ట్ బ్రిజిల్స్ ఉంటేనే..

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

### ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి..

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట.

# జోరందుకున్న దరిశాల పద్మ ప్రచారం...







- 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక...
- ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్, కాప సుధాకర్ బాబు, జక్కంపూడి కిషోర్...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ /12 (అక్షరంన్యూస్)
తల్లాడ మండల పరిధిలోని కలకూడిమ గ్రామలో
స్థానికల ఎన్నికలలో భాగంగా మాజీ సర్పంచ్ సొసైటీ చైర్మన్ దిరిశల నరసింహారావు ఆధ్వర్యంలో పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో నరసింహారావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద విజయకుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దిరిశల పద్మ ను బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సొసైటీ చైర్మన్ దిరిశల నరసింహారావు మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం, వివిధ శాఖలలో పనిచేస్తున్న అనుభవంతో మండలంలో తనకంటూ ఒక మైలురాణి మండలంలో తనకంటూ ఒక మైలురాయిని ఏర్పరచుకున్న, గుర్తుకొచ్చే మొదటి పేరు దిరిశల నరసింహారావు, మండల పరిధిలోని కలకూడిమ గ్రామానికి చెందిన రాజకీయ అనుభవ శాలి, గ్రామంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేను ఉంటానంటూ ముందుకు వచ్చే





వ్యక్తి....మరోసారి తన రాజకీయ అనుభవంతో దిరిశల పద్మ కాంగ్రెస్ పార్టీ తరఫున బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తున్నారు, ఈ సందర్భంగా దిరిశల పద్మ ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో పలు పనులు తీసుకొని వచ్చి, గ్రామ అభివృద్ధికై నా భర్త చేసిన పనులే నా విజయాన్ని అందిస్తాయని, సుమారుగా గ్రామంలో 80 లక్షల రూపాయల రోడ్లను, రెండు కోట్ల 70 లక్షల వివిధ పనులకు గ్రామా అభివృద్ధి తేవడానికి దోహదపడ్డాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మాజీ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం..





- సేఫ్ నిధులతో సింగరేణి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం...
- పేదలు, కార్మిక కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తాం....
- ప్రజల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే....
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు....
- చుంచుపల్లి మండలంలో విస్తృత ప్రచారం.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 12 / అక్షరం న్యూస్ – : సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న మాజీ కార్మికులకు ఉంటామని, సంస్థ క్వార్టర్లలో, సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న మాజీ కార్మిక కుటుంబాలకు, కాంట్రాక్టు కార్మికులకు, సంస్థపై పరోక్షంగా ఆధారపడ్డ పేద కుటుంబాల ఇండ్లు, ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కార్మికప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాలైన గౌతంపూర్, రుద్రంపూర్, ఫోర్ ఇంక్లైన్, ప్రశాంతి నగర్, రామాంజనేయ కాలనీ, బాబు క్యాంపు, ఎన్ కె నగర్, నందా తండా, చుంచుపల్లి పంచాయతీల పరిధిలో కూనంనేని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ, గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ మాజీ కార్మికులు, పేదలు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నివసిస్తున్న పాత క్వార్టర్లు, సింగరేణి స్థలాల నుంచి వెళ్లగొట్టె సింగరేణి చర్యలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛగా నివసించే వెసులుబాటు కల్పించామన్నారు. సింగరేణి సేఫ్ నిధులతో ప్రభావిత గ్రామాల అభివృద్ధి, కార్మికవాడల్లో మౌలికవసతుల కల్పనకు కృషి జరిగిందన్నారు. కార్మికులు, పెదాలు, మాజీ కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. అనునిత్యం ప్రజల వెన్నంటి ఉంది వారి కష్టాలు, సమస్యలపై స్పందించి తీర్చేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులేనని 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు మూటలతొ వచ్చే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునరావు, పొలమూరి శ్రీనివాస్, యాంద్ర మహేష్, పొలమూరి శ్రీనివాస్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేయండి..





- **మల్లారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కటిక కిరణ్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్/12 (అక్షరంన్యూస్) తల్లాడ మండలం



మల్లవరం గ్రామపంచాయతీ లో గంగిదేవిపాడు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్..స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను మల్లవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్ ప్రజలకు వివరిస్తూ ఈనెల 17వ తారీఖున జరిగే మూడో విడత ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో మల్లవరం, గంగిదేవి పాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..



- **తెలగారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా కాళోజీ.**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 12/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం తెలగారం గ్రామపంచాయతీ లో గ్రామంలో శ్రీ కోదండరామాలయం సీత రాముల స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెలగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా కాళోజీ.స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను తెలగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భూక్య కాళోజీ ప్రజలకు వివరిస్తూ ఈనెల 17వ తారీఖున జరిగే మూడో విడత ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అలాగే తనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తరఫున 8 వార్డుల నెంబర్లును కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో తెలగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,8 వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

# జోరందుకున్న ప్రచారం...






- **అడపా అనిల్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం...**
- **గెలిపించండి అభివృద్ధి చూడండి...**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ /12 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ యువ నాయకుల అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నూతనకల్ సర్పంచ్ అభ్యర్థి తేలపుట్ట శ్రీదేవి తో కలిసి పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ యువ నాయకులు అడపా అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన



తర్వాత, పథకాలు అన్నీ కూడా ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని, ప్రజలందరూ కూడా కాంగ్రెస్ వైపే ఉన్నారని 17వ తారీఖున జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు యువ నేత అడపా అనిల్ చౌదరి, గణేశులు రవి, కళ్యాణపు కోటయ్య, సరిత, తెనాలి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ పార్థివ దేహానికి ఘన నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శీను




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండల పరిధిలోని పెద్ద మునగాల గ్రామానికి చెందిన ప్రసాద్ 55 సం అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న

జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను వారి పార్ధీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేగల వెంకటేశ్వర్లు చింతల ముత్తయ్య తిప్పటి నరసింహ రావు సోల శ్రీను పిట్టల వెంకటేష్ తలారి చిన్న గురవయ్య రత్తయ్య ముల్లగిరి శ్రీను తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## కోవర్టులున్నారు జరభద్రం అన్నో!

- **గ్రామాల్లో ఊపందుకున్న పంచాయతీ ప్రచారం**
- **షో నాయకుల విషపు వల.. ఓట్ల కోసం అభ్యర్థుల తిప్పలు**
- **పక్కనే ఉండి పాతరేస్తున్న కోవర్టులు..!**



ఓదెల పెద్దపల్లి డిసెంబర్12(అక్షరం న్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం గ్రా మాల్లో అగ్గి రాజేస్తోంది. ఓదెల మండలంలోని 22 గ్రామపంచాయ తీల్లో సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులకు గెలుపు కంటే కోవర్టుల భయంతోనే వెన్నులో వణుకు పుడుతోంది. అభ్యర్థుల వ్యూహాలు, ప్రణాళి కలు, అత్యంత గోప్యమైన ఖర్చుల వివరాలు సైతం వెంట తిరుగుతున్న కోవర్టు గ్రూపుల ద్వారా ప్రత్యర్థి వర్గాలకు లీక్ అవుతున్నాయి. తమ నీడను కూడా నమ్మలేని నిస్సాహాయ స్థితిలో అభ్యర్థులు కొట్టుమిట్టాడుతు న్నారు. తమను ఓడించేందుకు తమ పక్కనే ఉండి రహస్యంగా పనిచేస్తు న్న ఈ అంతర్గత శక్తుల గురించి పల్లెల్లో పెద్ద చర్చే నడుస్తోంది. ఒకవైపు ఈ ద్రోహం చంపుతుంటే.. మరోవైపు షో నాయకులు డ్రామా అభ్యర్థుల కు తల నొప్పిగా మారింది. ఇంకొందరు నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం పనిచేయకపోయినా తామంతా చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూమావ ల్లే గెలుపు సాధ్యమనే వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టిస్తున్నారు. ఓట్ల కోసం అహర్నిశలు తిరుగుతున్న అభ్యర్థులు, ఈ షోగాళ్ల అతి, ఒత్తిడి భరించలేకపోయినా ఎన్నికలయ్యే వరకు సహించక తప్పదనే పరిస్థితిలో పోటీలో ఉన్నారు

### గ్రామ పంచాయతి ఎన్నికల్లో

. ఈ భయానక వాతావరణంలో అభ్యర్థులు తమ సమాచారాన్ని గోప్యంగా ఉంచేందుకు నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా సెల్ఫోన్లలో మాట్లాడాలంటే జంకుతున్నారు. ఎందుకంటే కాల్ రికా ర్డింగ్ చేసి వైరల్ చేసే అవకాశం కోవర్టులకు ఉంది. కోవర్టులు, షో నాయకులు, రెచ్చగొట్టే శక్తులు ఈ మూడు ప్రమాదాలు కలిసి పల్లె రాజ కీయాల్లో వేడిని తారాస్థాయికి చేర్చాయి. చలి కాలంలోను రాజకీ యాలు మాత్రం తారస్థాయికి చేరాయి !

## ఆయిల్ ఫామ్ తోటలో అంతర్ పంట కూరగాయల సాగులో అధిక లాభం



ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 12(అక్షరం న్యూస్)

ఆయిల్ ఫామ్ తోటలో అంతర్ పంట కూరగాయల సాగు చేస్తూ అధిక లాభాలు పొందుతున్న రైతు .జక్కుల కనక స్వామి స్థానిక వివరాల్లోకెళ్తే. ఓదెల మండలంలోని కొమిర గ్రామానికి చెందిన ఓ రైతు గత కొన్ని సంవత్సరాలుగా కూరగాయలు సాగు చేస్తూ అధిక లాభాలు పొందుతున్నాడు ఆయిల్ ఫామ్ తోట పెట్టి గత మూడు సంవత్సరాలు గడుస్తున్న అందులో అంతర్ పంట కూరగాయలు బీర చిక్కుడు టమాట బెండ చోర కాయ బిన్నీస్ గోరుచిక్కుడు కూర బొబ్బర తదితరుల పంటలు సాగుచేస్తూ అధిక లాభాలు పొందుతున్నారని దానిద్వారా ఆయిల్ ఫామ్ చెట్ల కూడా ఎంతో మేలు జరుగుతుందని నిత్యం కూరగాయలు వేయడం ద్వారా ఆయిల్ ఫామ్ చెట్లకు మంచి పోషణ అంది చెట్లు త్వరగా పెరుగుతాయని . రైతు అన్నాడు ప్రతి ఒక్కరు ఆయిల్ ఫామ్ సాగులో కూరగాయల పంటలు వేసుకొని లాభాలు పొందాలని తెలిపారు.

# తండ్రి బాటలో తనయు...





- తండ్రి చేసిన అభివృద్ధి పనులే విజయానికి

**నాంది, యరమల రామ్మోహన్ రెడ్డి...**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)



తండ్రి బాటలోనే తన రాజకీయ ప్రస్తావనాన్ని ప్రస్తావనాన్ని కొనసాగిస్తున్న కొడుకు, వివరాల్లోకెళితే మండల పరిధిలోని ముద్దునూరు గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, ఎర్రమల వెంకటేశ్వర రెడ్డి కుమారుడు రామ్మోహన్ రెడ్డి ముద్దునూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నా తండ్రి చేసిన సేవలకు అనుగుణంగా నేను కూడా పంచాయతీలోని అన్నివేళల ప్రజలకు అందుబాటులో ఉంటానని, మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ నాయకులు చిట్టేటి బ్రహ్మాచారి, రావూరి రవి, ఖమ్మంపాటి కృష్ణమూర్తి, ఇనపనూరి ప్రకాశం, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుర్నవల్లి గ్రామంలోగడపగడపకు తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థి





- ఎక్కిరాల శేషమును ఫుట్బాల్ గుర్తుపై
- ఓటు వేసి గెలిపించారని
- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి, పార్టీలు బలపరిచిన అభ్యర్థి ఎక్కిరాలశేషమ్మ ఫుట్బాల్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల వద్దకు తీసుకువెళుతూ ప్రతి ఇంటికి వెళుతూ ఓటర్లను అభ్యర్థించారు, అభ్యర్థి ఎక్కిరాల శేషమ్మ మాట్లాడుతూ గతంలో గెలిచిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గ్రామానికి ఎంతగానో అభివృద్ధి చేశారని , మండలంలో ఎక్కడలేని అభివృద్ధి కుర్నవల్లి లోనే జరిగిందని, మీరందరూ కూడా మరొకసారి మీ అమూల్యమైన ఓటును ఫుట్బాల్ గుర్తుపై అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐలూరి లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చుక్క పుల్లయ్య, వెంకట కోటారెడ్డి ( బాబు), గంటల వెంకటాచారి, ఐలూరి శివారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలన్నదే లక్ష్యం...



- అవకాశం ఇస్తే సేవ చేస్తా, కోడూరు ఉమారాణి...




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ / 12 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోడూరు ఉమారాణి... వీర కృష్ణ దంపతులు గ్రామంలో ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే స్పందించి ఉన్నతాధికారు లకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని, మీరందరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.






ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళు తూ ఓటర్ల అభ్యర్థిస్తూ నన్ను అత్యధిక మెజారిటీతో ఇంటి ఆడపడుచు గా ఆదరిస్తారని, గ్రామంలో కావాల్సిన ఎస్సీ కమ్యూనిటీ హాలును, డ్రైనేజీ వ్యవస్థను, నీటి సమస్యను గ్రామంలో తలెత్తకుండా పరిష్కరిస్తానని మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా సమస్యగా భావించి పరిష్కార ధ్యేయంగా, చూసుకుంటానని ఓటర్లకు హామీ ఇచ్చారు.

## దక్షిణగా ఇచ్చిన నగదును దేవాలయాలకు ఇవ్వండి

- **సుంక శ్రీధర్ (గురుస్వామి)**



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 12, అక్షరం న్యూస్.

అయ్యప్ప మాలధారులు తమ దీక్షా కాలంలో, ఇరుముడి కట్టుకునే సమయంలో అయ్యప్ప స్వాములకు భక్తులు భక్తి తో ఇచ్చే దక్షిణ రూపంలో ఇచ్చిన నగదును కేరళ లోని శబరిమల ఆలయంలోనీ హుండీ లో వేయడం వలన అక్కడి దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయి..అది కాకుండా ఇటీవల మన తెలుగు రాష్ట్రాల భక్తుల పై కేరళ వ్యాపారులు,కేరళ పోలీసులు దాడులు చేస్తున్నారు. కాబట్టి ఇక మీదట ఆ దక్షిణ డబ్బులు మన ఊరిలో ఉన్న దేవాలయాలకు, గోశాలకు,అనాథ ఆశ్రమం కు గాని వినియోగిస్తే మన ఊరు,మన గుడి అభివృద్ధి చెందుతాయని,ఇట్టి విషయాన్ని గురుస్వాములు తమ తోటి స్వాములకు వివరంగా చెప్పి మోటివేట్ చేయాలని సుంక శ్రీధర్ గురుస్వామి తమ తోటి స్వాములను కోరారు.

## 181 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-12 అక్షరం న్యూస్

మొదటి దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులకు దూరంగా ఉన్న 181 అమ్మది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ డిసెంబర్ 10, 11 తేదీలలో విధులకు గైర్హాజరైన 53 మంది పోలింగ్ అధికారులు, 128 మంది ఓపిఓ లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## కోమాల్ల ఉప సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి అశోక్

జనగామజిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) డిసెంబర్ 12: కోమల్ల గ్రామ పంచాయితి ఎన్నికల్లో గ్రామానికి చెందిన నర్ర అశోక్ 7వార్డు సభ్యునిగా గెలుపొందాడు. స్థానిక హైస్కూల్లో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో ఆశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి బీఆర్ఎస్ కు అనుకూలంగా నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మేకల మురళి, నాయకులు వేల్పుగొండ నర్సింహులు, బండి ప్రేమ్ కుమార్, రాములు, కుమార్, వార్డు సభ్యులు కల్పన, బొల్లపల్లి వెంకటస్వామి, పెంట సుమన్, పేరబోయిన రవి, చిరంజీవి, బీఆర్ఎస్ శ్రేణులు తదిత రులు పాల్గొన్నారు.



## మోడల్ కోడ్ నేపథ్యంలో ఎటువంటి ఊరేగింపులకు అనుమతి లేదు...

- **వైరా ఎస్సై పుష్పాల రామారావు...**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 12 /వైరా (అక్షరంన్యూస్)

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు వైరా మండలంలో ప్రశాంతంగా జరగటానికి సహకరించిన ప్రజలకు మరియు రాజకీయ పక్షాలకు మేరా పట్నెస్ పుష్పాలన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించి ఈనెల 17వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత గెలుపొందిన అభ్యర్థిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గెలుపొందిన అభ్యర్థులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ఈ సందర్భంగా వైరా మండలంలోని 16 మంది డిజె యజమానులను గతంలోనే వినాయక నిమజ్జనాల సందర్భంగా ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు నిబంధన ఆవలి ఉల్లంఘించకుండా లక్ష రూపాయల పూచికతతో బైండోవర్ స్థానిక తహసిల్దార్ ఎదుట చేపించామని అట్టి బైండోవర్ ఫిబ్రవరి నెల వరకు అమలులో ఉంటుంది కాబట్టి నిబంధనలు పాటి పాటించాలని ఈ సందర్భంగా డీజే యజమానులను శుక్రవారం పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి తెలియజేశామని సమీప మండలాల నుంచి ఎవరైనా డీజిల్ తీసుకుని వస్తే అట్టి వాహనాలు జప్తు చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. అందరూ కూడా ఎన్నికల కోడ్ పూర్తయ్యేంతవరకు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.

# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం !

హైదరాబాద్,డిసెంబర్12 (అక్షరంన్యూస్)

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయటపడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన




జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవరు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

**కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?**

న్యూఢిల్లీ,డిసెంబర్12((అక్షరంన్యూస్)

ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది.సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్ధనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను



తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**

న్యూఢిల్లీ,డిసెంబర్12((అక్షరంన్యూస్)

విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని



చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు.కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 రూట్లలో టికెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫుర్సత్' స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

## వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

**పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు**

కర్నూలు,డిసెంబర్12( (అక్షరంన్యూస్))

వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవిస్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్టాల్లో్ వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమాజాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరించారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళానికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమాజాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతుందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు. వాల్మీకుల హక్కుల సాధన కోసం అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఆందోళనలను మరింత జోరుగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డేకు భారీ స్పందన

**వేలసంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు**

**సక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం పై సదస్సు**



హైదరాబాద్,డిసెంబర్12(అక్షరంన్యూస్)

ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు మూడవ రోజు శుక్రవారం నాడు వేలాది మందితో కిటకిటలాడింది. 'రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్' అనే అంశంపై ప్రారంభమైన సెషన్‌కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత,వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, ఎఐ, ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్-మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి. సత్యనారాయణ, మాజీ చైర్మన్, మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, అవికా, కిషోర్ ఉప్పలపాటి, తదితరులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చేదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సును సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ రోజు కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు,1000 ప్రజలు పాల్గొన్నారు. కారణంగా, ఈ ప్యానెల్ చర్చ మొత్తం సమ్మిట్‌లో అత్యుత్తమమైన, అత్యంత ఇంటరాక్టివ్ మరియు విద్యార్థులకు ఎంతో ప్రేరణ నిచ్చిన సెషన్‌గా నిలిచింది.

## 15న సిఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ

హైదరాబాద్,డిసెంబర్12 ((అక్షరంన్యూస్)

రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదిరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## అఖండ-2కు హైకోర్టులో ఊరట




'అఖండ 2' నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఊరట దక్కింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై ఈ నెల 14 వరకూ డివిజన్ బెంచ్ స్టే ఇస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం'. తెలంగాణలో ఈ మూవీ టికెట్ ధరల పెంపు, ముందస్తు ప్రీమియర్‌లపై గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీన్ని విచారించిన కోర్టు ప్రీమియర్ రద్దుతో పాటు, టికెట్ ధరలను పెంచకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ డివిజన్‌కు అప్పీల్ చేసుకుంది.

## 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ



తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.

## దురంధర్ సినిమా అద్భుతంగా ఉంది

**సినిమా చూసి ప్రశంసలు కురిపించిన అల్లు అర్జున్**




బాలీవుడ్‌లో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న 'ధురంధర్' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు అగ్ర కథానాయకుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . తాజాగా ఈ సినిమాను వీక్షించిన బన్నీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇప్పుడే 'ధురంధర్' సినిమా చూశాను. అత్యుత్తమ నటన, అద్భుతమైన సాంకేతిక అంశాలు, అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లతో కూడిన అద్భుతమైన చిత్రం ఇది. నా సోదరుడు రణ్‌వీర్ సింగ్ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలిచాడు. అలాగే అక్షయ్ ఖన్నా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ తమ తమ పాత్రల్లో జీవించారు అని చెప్పవచ్చు. అలాగే హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాను నిర్మించిన సాంకేతిక నిపుణులు, నటీనటులు, సిబ్బంది, జ్యోతి దేశ్‌పాండే, జియో స్టూడియోస్‌కు నా అభినందనలు. అలాగే అన్నిటికంటే ముఖ్యంగా? ఈ చిత్రానికి కెప్టెన్, అద్భుతమైన ఫిల్మ్ మేకర్ ఆదిత్య ధర్. మీరు పూర్తి పట్టుదలతో ఒక గొప్ప దర్శకుడిగా ఈ సినిమాను విజయవంతంగా రూపొందించారు. నాకు సినిమా చాలా నచ్చింది! అందరూ తప్పకుండా ఈ సినిమా చూడండి అని అల్లు అర్జున్ రాసుకోచ్చాడు.





## వారణాసి తరవాత మహేశ్‌తో వంగా డైరెక్షన్?


సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు, తొలి సినిమాతోనే తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో ఉన్న అగ్రశ్రేణి స్టార్స్‌లో ఒకరిగా తన స్థానం పటిష్టం చేసుకున్నాడు మహేష్. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి'తో ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చూపించేందుకు సన్నద్ధమవుతున్నారు.. 'వారణాసి'తో వచ్చే ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి తన తదుపరి కెరీర్ ఎ÷-లాన్‌ను మహేష్ అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నాడు. బాలీవుడ్ నుంచి పలువురు టాప్ డైరెక్టర్లు మహేష్ కోసం కథలు సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఎవరి కథనూ వినట్లేదని తెలిసింది. ఇదిలా ఉండగా, ఒకప్పుడు సందీప్ రెడ్డి వంగా ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తుందని అనుకున్నా కూడా ఆ సినిమా అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రభాస్‌తో స్పిరిట్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సందీప్ రెడ్డి వంగా, మహేష్ కోసం గతంలో చెప్పిన కథను మళ్లీ తీసుకొచ్చినట్లు సమాచారం. మహేష్ ,ఆయన భార్య నమ్రత కలిసి ఆ కథను పూర్తిగా చర్చించి, మహేష్ ఇమేజ్‌కి ఇది బాగా సరిపోతుందని భావించినట్టు తెలుస్తోంది. దీంతో సందీప్‌ను పిలిపించి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా కొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.

## వినూత్న ప్రేమకథ నడికట్టు

ధనుష్ దేవర పొలి, భానుచందర్, శ్వేత, సత్యప్రియ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'నడికట్టు'. ఎస్.వి.దిలీప్‌కుమార్ దర్శకుడు. సహస్ర క్రియేషన్స్ పతాకంపై మంచూరి సోమశేఖర్ రావు నిర్మిస్తున్నారు. ఇటీవలే చిత్ర ట్రైలర్‌ను నటుడు రాజారవీంద్ర విడుదల చేశారు. తమ సంస్థకిది తొలి చిత్రమని, వినూత్న కథాంశంతో రూపొందించామని నిర్మాత పేర్కొన్నారు.మనసుకు హత్తుకునే ప్రేమకథ ఇదని, కొత్తవాళ్లతో పాటు సీనియర్ నటీనటులు ఈ సినిమాలో భాగమయ్యారని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్.వెంకటేష్, దర్శకత్వం: ఎస్.వి.దిలీప్ కుమార్.




# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైక్స్




**అఖండ-2లో బాలయ్య శివతాండవం**

బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్ర స్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ




అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్థంతో పోలిస్తే ద్వితీయార్థం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

## అఖండ విడుదలతో థియేటర్ల వద్ద సందడి


బాలకృష్ణ సినిమా వచ్చిందంటే థియేటర్‌లలో పండగ వాతావరణం నెలకొంటుంది. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ2: తాండవం' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చి అలరిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ'కు సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమాలో బాలకృష్ణ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. థియేటర్‌ల వద్ద అభిమానులు సందడి చేస్తున్నారు. ప్రస్తుతం ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో సోషల్ మీడియాలో 'అఖండ 2' హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. మరోవైపు ఈ సినిమా చివర్లో 'అఖండ 3' కూడా ఉన్నట్లు చిత్రబృందం హింట్ ఇచ్చింది. 'జై అఖండ' పేరుతో మూడో భాగం రానున్నట్లు టైటిల్స్ వేయడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు.

## బౌలింగ్ ఎంచుకోవడం భారత్ వ్యూహాత్మక తప్పిదం

దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. భారత జట్టు టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేజింగ్‌లో భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయి 51 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్ (90 పరుగులు) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్నాడు. మ్యాచ్ అనంతరం డికాక్ మాట్లాడుతూ.. భారత్ ఎక్కడ పొరపాటు చేసిందో, పిచ్ పరిస్థితులు ఎలా మారాయో వివరించాడు.తమ విజయం తర్వాత డికాక్ మాట్లాడుతూ.. రెండు ఇన్నింగ్స్‌లలో పిచ్ పరిస్థితి మారిపోవడం ప్రధాన వ్యత్యాసమని చెప్పాడు. "భారత జట్టు బ్యాటింగ్‌కు దిగినప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పిచ్‌పై వేగం పెరిగింది. బంతి కూడా వేగంగా కదలడం (%వీశీజవ%) మొదలుపెట్టింది.

# మళ్లీ ఒలింపిక్స్ బరిలోకి రెజ్లర్ వినేశ్ ఫొగాట్



ప్రముఖ ఇండియన్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ శుక్రవారం కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన రిటైర్‌మెంట్‌ను వెనక్కు తీసుకుంటున్నానని, 2028 ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో నిర్దేశిత వెయిట్ కంటే 100 గ్రాములు ఎక్కువ ఉండడంతో వినేశ్ ఫొగాట్ (31 ఏళ్లు)ను అనర్హురాలిగా ప్రకటించి, ఫైనల్‌లో ఆడనివ్వలేదు. రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీనితో ఆమె బరువైన హృదయంతో రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వాస్తవానికి ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ ఘనత సాధించారు. కానీ ఆమె ఒలింపిక్స్ మెడల్ కల పారిస్ ఒలింపిక్స్‌లో చెదిరిపోయాయి. ఈ నేపథ్యంలో దాదాపు 18 నెలల తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. తన రెజ్లింగ్ కెరీర్‌ను తిరిగి ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పారిస్? ఒలింపిక్స్‌తో మీ కెరీర్ ముగిసిందా? అని చాలా మంది అడుగుతూనే ఉంటారు. చాలా కాలంగా ఈ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేకుండా పోయింది. నేను నా రెజ్లింగ్ మ్యాట్? నుంచి, ఒత్తిడి నుంచి, అంచనాల నుంచి, చివరికి నా సొంత ఆశయాల నుంచి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఇన్నేళ్లలో మొదటిసారిగా నేను కాస్త ఊపిరిపీల్చు కోగలిగాను.నా సుదీర్ఘ ప్రయాణంలోని ఎత్తుపల్లాలను అర్థం చేసుకోవడానికి నేను కొంత సమయం తీసుకున్నాను. నేను కెరీర్?లో ఎన్నో ఎత్తులు చూశాను. అందులో ఈ ప్రపంచం ఎన్నడూ చూడని హృదయ విదారకర ఘటనలు, త్యాగాలు ఎన్నో ఉన్నాయి. ఇదంతా చూసిన తర్వాత నేను ఓ సత్యాన్ని తెలుసుకున్నాను. నేను ఇప్పటికీ ఈ రెజ్లింగ్ క్రీడను ప్రేమిస్తున్నాను. నేను ఇప్పటికీ పోటీ చేయాలని అనుకుంటున్నాను. ఇన్నేళ్ల నిశ్శబ్దంలో నేను మరిచిపోయిన ఓ విషయాన్ని మళ్లీ కనుగొన్నాను. అదేమిటంటే 'నాలో ఆ ఫైర్ ఇప్పటికీ ఉంది'. క్రమశిక్షణ, దినచర్య, పోరాటం- అది నా స్వభావంలోనే ఉంది. నేను ఎంత దూరం పయనించినా, అందులో ఒక భాగం రెజ్లింగ్ మ్యాట్?పైనే ఉండిపోతుంది. అందుకే నేను ఎలాంటి భయాలు లేకుండా, పరిస్థితులకు లొంగిపోకుండా 2028 లాస్? ఏంజిల్స్? ఒలింపిక్స్? కోసం సిద్ధమవుతున్నానని తెలిపారు. వినేశ్ ఫొగాట్ గతేడాది హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజక వర్గం నుంచి పోటీ చేసి 6,000 ఓట్ల తేడాతో గెలిచారు. దీనితో ఆమె ఓ వైపు రాజకీయ జీవితం గడుపుతూనే, మరోవైపు రెజ్లింగ్?పై దృష్టి సారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒలింపియన్ వినేశ్ ఫొగాట్,? రెజ్లర్ సోమ్?వీర్? రథీని వివాహం చేసుకున్నారు. వారికి 2025 జులైలో ఒక మగ బిడ్డ జన్మించాడు. ఈ విధంగా చూస్తే, తల్లి అయిన తరువాత తిరిగి బరిలోకి దిగుతున్న ఎలైట్ భారతీయ అథ్లెట్ల జాబితాలో వినేశ్ చేరనున్నారు. వినేశ్ తన తాజా ఇన్‌స్టా పోస్టులో తన చిన్నారి బాబు గురించి కూడా ఓ విషయం చెప్పారు. "ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు. నా కొడుకు కూడా నా జట్టులో చేరుతున్నాడు. అతనే నాకు అతిపెద్ద ప్రేరణ. లాస్ ఏంజిల్స్? ఒలింపిక్స్?లో అతనే నా చీర్‌లీడర్?" అని అన్నారు.

# ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి

లుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు.ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గాట్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది.నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ 27 బంతుల్లో 25 పరుగులు చేసి, ఆంధ్ర జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి దోహదపడ్డాడు. కాగా నితీశ్ ఈ హ్యాట్రిక్‌కు ముందు, తన టీ20 కెరీర్‌లో 37 మ్యాచ్‌లలో కేవలం 8 వికెట్లు మాత్రమే తీశాడు. 2/17 ఉత్తమ ప్రదర్శనగా ఉంది. ఈ హ్యాట్రిక్‌తో నితీశ్ తన బౌలింగ్ పరాక్రమాన్ని నిరూపించుకున్నాడు.

# 171 పరుగులతో వైభవ్ సూర్యవంశీ ఊచకోత



దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్?లో భారత్- యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్‌ఇండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్?ను మొదట బ్యాటింగ్?కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ్ (69 పరుగులు), వివాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్‌ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌కు ముందు 2004లో టీమ్‌ఇండియా చేసిన 425 పరుగులు టాప్‌లో ఉండేది.ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్?లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్?లోనూ శతకంతో మెరిశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జ్‌తో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు.టీమ్‌ఇండియా ఇన్నింగ్స్?లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3%ఇ%4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులుబీ 17 బంతుల్లో, 3%ఇ4, 1ఇ% 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులుబీ 12 బంతుల్లో, 1%ఇ4, 3ఇ%6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దీశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్?లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దీశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. టీమ్‌ఇండియా బౌలర్లలో దీప్?వశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# స్కాట్ ఎడ్వర్డ్స్ డబుల్ సెంచరీ



భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7, 2026 నుంచి ఐసీసీ మెన్స్ టీ 20 వరల్డ్ కప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటుండగా, అభిమానులు భారీ స్కోర్లు, మెరుపు బ్యాటింగ్‌ను ఆశిస్తున్నారు. భారత్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లపై దృష్టి ఉన్నప్పటికీ, చిన్న జట్లు కూడా తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. అటువంటి జట్లలో ఒకటి నెదర్లాండ్స్, ఇది ప్రపంచ కప్‌లో భారత్ గ్రూప్‌లో ఉంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందే నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఒక టీ20 మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి తన సత్తా చాటాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఒక స్థానిక టీ20 టోర్నమెంట్, క్లెంజో గ్రూప్ షీల్డ్ టోర్నమెంట్‌లో స్కాట్ ఎడ్వర్డ్స్ బౌండరీలు, సిక్సర్లతో బౌలర్ల మీద విరుచుకుపడ్డాడు. ఆల్టోనా స్పోర్ట్స్ టీ20 ఫస్ట్ 11 తరఫున ఆడిన ఎడ్వర్డ్స్, నాలుగో రౌండ్‌లో విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుపై మెరుపు డబుల్ సెంచరీ సాధించాడు. నెదర్లాండ్స్ తరఫున 82 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఎడ్వర్డ్స్, లోకల్ బౌలర్లపై అత్యంత దూకుడుగా దాడి చేశాడు. విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఎడ్వర్డ్స్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్ విలియమ్స్ బౌలర్లపై విరుచుకుపడి, కేవలం 81 బంతుల్లో 229 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను మొదటి బంతి నుంచి చివరి బంతి వరకు క్రీజులో ఉండి, అజేయంగా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో ఫోర్ల కంటే సిక్సర్లు ఎక్కువ కొట్టడం విశేషం. ఈ మ్యాచులో అతడి స్ట్రైక్ రేట్ 282 కాగా, 23 సిక్సులు, 14 ఫోర్లు బాదాడు. ఇది ఒక స్థానిక టీ20 టోర్నమెంట్‌లో సాధించిన డబుల్ సెంచరీ కాబట్టి, ఈ స్కోరు అధికారిక రికార్డుల్లో లెక్కించబడదు. ఈ డబుల్ సెంచరీ వల్ల టీ20 ప్రపంచ కప్‌లో అతని లేదా అతని జట్టు ప్రదర్శనపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. అయినప్పటికీ 20 ఓవర్ల మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేయడం ద్వారా అతను ఖచ్చితంగా ప్రశంసలు అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు ఆల్టోనా మొత్తం 304 పరుగులు చేసింది. విలియమ్స్ బ్యాటర్లకు ఈ స్కోరు అసాధ్యమని నిరూపితమై, ఆ జట్టు కేవలం 16.5 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ అయింది.

# ఫామ్‌లో ఉన్న వారిని విస్మరించడంపై బీసీసీఐ సీరియస్

ప్రస్తుతం భారత టీ20 జట్టు ఎంపికలో నిలకడ లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న గౌతమ్ గంభీర్ టాలెంటెడ్, ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పట్టించుకోకుండా తనకు నచ్చిన ఆటగాళ్లకు మాత్రమే ప్లేయింగ్ 11 లో ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశంపై బీసీసీఐ అధికారులు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. గంభీర్ ఎంపికలో అత్యంత వివాదాస్పదంగా మారిన అంశం%ొ% సంజు సామ్సన్ లాంటి టాలెంట్ పక్కన పెట్టడం. సంజూ సామ్సన్ 2024 లో వరుసగా 3 సెంచరీలు సాధించి మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతనికి నిరంతరం అన్యాయం జరుగుతోందని విమర్శకులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా గత 21 టీ20 ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయని శుభ్‌మన్ గిల్‌కు మాత్రం నిరంతరం ఓపెనర్‌గా అవకాశాలు ఇస్తున్నారు.

# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు



తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ %ు%20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది.భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యులర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబే ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత %ు%20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క %ు%20 అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య %ు%20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం.హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది.భారత జట్టు ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. %ు%20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు.అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేకపోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.

# ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా వేలం పాటలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ అన్నీ ఫ్రాంచైజీలు అత్యుత్తమ ప్రతిభ కలిగిన వారిని పొందడానికి గట్టిగా పోటీపడతాయి. ఎన్నో సంవత్సరాలుగా మంచి ప్రతిభను కనబరుస్తారనే ఆటగాళ్లను.. భారీ వేలం వేసి సొంతం చేసుకుం టున్నారు. టైట్ మ్యాచ్‌లలో తేడాను చూపించగల గేమ్-ఛేంజర్‌లపై జట్లు అపారమైన విలువను ప్రతిబింబిస్తాయి. 2008లో జరిగిన మొదటి ఐపీఎల్ వేలంలో ఎంఎస్ ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ 9.5 కోట్లకు ధోనిని కొనగోలు చేసింది. ఈ లీగ్‌లో పెద్ద మొత్తంలో వేలం వేయడానికి నాంది పలికింది. తరువాతి సంవత్సరం.. కెవిన్ పీటర్సన్, ఆండ్రూ ఫ్లింటాఫ్ వంటి ఆటగాళ్లు 9.8 కోట్లు సాధించారు. ఇది అంతర్జాతీయ తారలకు ఉన్న డిమాండ్‌ను హైలైట్ చేశాయి. తదుపరి దశాబ్దంలో పెరుగుతున్న ధరల ధోరణి కొనసాగింది. గౌతమ్ గంభీర్ 2011లో 14.9 కోట్లతో అత్యధిక ధర కలిగిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత 2012లో రవీంద్ర జడేజా 12.8 కోట్లు పలికాడు. అనుభవజ్ఞులైన, మ్యాచ్-విన్నింగ్ ఆటగాళ్ల విలువను చూపిస్తూ.. %=జదీ%, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా 14 కోట్లు, 16 కోట్లకు యువరాజ్ సింగ్ కోసం పెద్ద మొత్తంలో సంతకాలు చేశారు. అదేవిధంగా షేన్ వాట్సన్, బెన్ స్టోక్స్, పాట్ కమ్మిన్స్ తరువాతి వేలాలలో 9.5 కోట్ల నుంచి 15.5 కోట్ల వరకు అధిక ఫీజులను పొందారు. ఇది వారి ఆల్-రౌండ్ సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో ఈ వేలం కొత్త శిఖరాలకు చేరుకుంది.

## సర్పంచ్ అభ్యర్థిగా పాముల కాశమ్మ...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రేజర్ల పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్నారు, మీ అమూల్యమైన ఓటు ముద్రను కత్తెర గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఓటరు మహాశయులతో అభ్యర్థి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని మీ అమూల్యమైన ఓటు ఓటుతో నన్ను గెలిపిస్తే డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దించుతానని మీకు ఏ సమస్య ఉన్న నాతో పంచుకుంటే మీ సమస్యలను తీర్చే దిశగా ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు కొమ్మినేని ప్రభాకర్ రావు మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ విద్యాసాగర్, వరాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తుంది....

- **గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తా, బలవంతపు బాలమ్మ...**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ డిసెంబర్ /12 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామ పంచాయతీ మహాకూటమి అభ్యర్థిగా బలవంతపు బాలమ్మ కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్నారు, ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే సండ్రం వెంకట వీరయ్య గ్రామంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కోటర్ మహాశయులకు తెలియజేస్తూ ప్రచారాన్ని ముందుకు కొనసాగిస్తున్నారు, నూతనకల్లు గ్రామం నుంచి లోకవరం వరకు ఏడు కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతోని తార్ రోడ్డును, మన ఊరి మనబడి కార్యక్రమాలకు, ఎస్సీ కమ్యూనిటీ హాలుకు 23 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకొచ్చారని మరొకసారి గ్రామ ప్రజలు నాపై నమ్మకాన్ని ఉంచి కత్తెర గుర్తుపైఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ఎస్ నాయకులు తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, అడపా సురేష్, అత్తులూరి శ్రీనివాసరావు, చిట్టా నాగేశ్వరరావు, నారపోగు జమలయ్య, గొల్లమందల శ్రీనివాసరావు, మేడి పవన్, చిట్టి పోతుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఆశయాలను నెరవేరుస్తానంటున్న సతీమణి...

- **ఒక్కసారి అవకాశం ఇవ్వండి, నల్లబోతు పద్మావతి...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ తల్లాడ డిసెంబర్ /12 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో నల్లబోతు రామారావు తెలియని వ్యక్తిలే ఉండరు ఇందుకు కారణం, 40 సంవత్సరాల రాజకీయ అనుభవంతో వివిధ శాఖలతో సామాన్య వినిపించుకొని గ్రామంలో ఆయన ప్రజలకు అన్నివేళలా తోడుగా ఉండే వ్యక్తి. ఇలాంటి గొప్ప వ్యక్తి సతీమణి అయిన పద్మావతి ముద్దునూరు గ్రామపంచాయతీ రెబల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నల్లబోతు పద్మావతి బరిలో ఉన్నారు,. అభ్యర్థి పద్మావతి మాట్లాడుతూ చేసిన సేవలే నాకు విజయాన్ని సమకూరుస్తాయని గ్రామంలోని ప్రజల మద్దతు నాకే ఉందని అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు భూతం కృష్ణార్జునరావు, సీతారాములు, కొమ్మినేని రాము, అదూరి శివ, ఇనపనూరు శివ, బీసీ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తురకల మద్దికుంట సర్పంచ్ అభ్యర్థి గోగు రాజన్న ఇంటింట ప్రచారం



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 12 అక్షరం న్యూస్‌బీ

మండలంలోని తురకల మద్దికుంట సర్పంచిగా పోటీ చేస్తున్న గోగు రాజన్న శుక్రవారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ విష్ణు ప్రచారం నిర్వహించారు. రాజన్న ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం...



- గ్రామాన్ని మరింత అభివృద్ధి పదములోకి నడిపిస్తా,



**బోడ మౌనిక...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ డిసెంబర్ /12 (అక్షరంన్యూస్)

బిఆర్ఎస్, సిపిఎం, ఎమ్మార్పీఎస్, బిజెపి మిత్రపక్షాల ఆధ్వర్యంలో తల్లాడ మండల పరిధిలోని వెంకన్నపాలెం గ్రామ



పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా బోడ మౌనిక ఉంగరంగుర్తుపై పోటీ చేస్తున్నారు, ముందుగా గ్రామంలో ఉన్న రామాలయం గుడి దగ్గర పూజల అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచార భాగంలో ప్రతి ఇంటింటికి వెళుతూ మీరు నన్ను ఆశీర్వదిస్తే మన గ్రామానికి సేవ చేసుకుంటాను, ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి మీ ఇంటి ఆడబిడ్డగా గెలిపించాలని, మీ ఆశీస్సులు ద్వారా గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని, ఎవరికైతే ఇంద్రమ్మ ఇల్లు రాని వారు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మంజూరు చేపిచ్చే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ ప్రచార



కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు, అనుమోలు బుద్ధిసాగర్, దివెల రామకృష్ణ, దూదిపాల శ్రీనివాసరావు, మండేటి సూరయ్య, దీవెల్ల వెంకటేశ్వరరావు, తొండపు మధుసూదన్ రావు, బోడ శ్రీను, బోడ బాలకృష్ణ, ప్రసాద్, బాలకృష్ణ, డివిఆర్, ఎక్కిరాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ బరిలో తెలంగాణ జేఏసీ ఉద్యమ నాయకులు...



- **పేద ప్రజలకు అన్నివేళలా ఆసరాగా ఉంటా, వరపర్ల అనిల్ కుమార్..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ /12 (అక్షరంన్యూస్ )



తల్లాడ మండల పరిధిలోని రామానుజవరం పంచాయతీ అభ్యర్థిగా విద్యావేత్త, తెలంగాణ జేఏసీ ఉద్యమ నాయకుడుగా తనదైన ముద్రనేసుకుని గ్రామ ప్రజలను చైతన్య పరిచే విధంగా సర్పంచి బరిలోకి కత్తెర గుర్తుతో వరపర్ల అనిల్ కుమార్ సిద్ధంగా ఉన్నారు, చిన్ననాటి నుండి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీటు కల్పించడంలో, పేద ప్రజలకు ఆరోగ్యపరంగా నాకు తోచిన విధంగా సహాయం చేయడంలో, అదే సేవా దృక్పథంతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆశతో సర్పంచ్ బరిలో దిగనున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో కలియ తిరుగుతూ మీడియాతో ఈ సందర్భంగా మాట్లాడారు, హరిజనవాడ కాలనీలో చాలామంది ప్రజలకు సరైనటువంటి బాత్రూం లేక, డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్నారు మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సేలం నాగిరెడ్డి, గ్రామ ప్రజలు జంగం కృష్ణయ్య, వేల్పుల ప్రసాద్, జంగం బాలస్వామి, చిరంజీవి, వరపర్ల దేవదానం, గజర్లపూడి దేవదత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **డిఎంహెచ్ ఓ మల్లిఖార్జున రావు**



జనగామజిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)డిసెంబరు 12: ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించి ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగించాలని డిఎంహెచ్ ఓ కె.మల్లిఖార్జున రావు అన్నారు. మండల ప్రాదమిక ఆరోగ్య కేంద్రంను డిఎంహెచ్ ఓ శుక్రవారం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్సీలో అమలు జరుగుతున్న ఎన్సీడి, ఎంహెచ్ఎ్మ తదితర కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఓపి వద్ద రోగులతో మాట్లాడి వారికి వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవల మెరుగుదలతో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాధికారి స్రవంతి, సీహెచ్ ఓ రామ్ కిషన్,విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- **సుజాతానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన డీఎం.హెచ్.ఓ : డా.తుకారాం రాథోడ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతానగర్/ డిసెంబర్ 12/ అక్షరం న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. శుక్రవారం సుజాతనగర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి అక్కడి రికార్డులను, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బంది , ఏ.ఎన్.ఎం లతో సమావేశం నిర్వహించిన డీఎం.హెచ్.ఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహ కల్పించి, పి.హెచ్.సి లో నిర్వహించిన ఆరోగ్య కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు నవికరించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపాలని , ఫీల్డ్ స్టాఫ్ సూపర్వైజర్ లకు మెడికల్ ఆఫీసర్లు కు అవసరమైన సమాచారం ఇవ్వాలని, మరియు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవల నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలపై సిబ్బందితో సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు. డాక్టర్ రమేష్, డాక్టర్ సుందర్ , డీపీఎంఓ మోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం..

- సర్పంచులు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 12 అక్షరం న్యూస్

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కే.జి.ఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రోజున కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీలకు మొదటి విడత ఎన్నికలు జరగగా అందులో 19 మంది కాంగ్రెస్ నాయకులు సర్పంచులుగా విజయంసాధించగా సర్పంచులతో పాటు వార్డు మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు గారు..

### ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...

మొదటి విడత స్థానిక ఎన్నికల్లో నూతనంగా విజయంసాధించిన సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గెలిచిన 19 మంది కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిది అన్నారు. రెండవసారి సర్పంచులుగా గెలిచిన వాళ్లను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుపోవాలి అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అని గుర్తు చేశారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో వారందరి సేవ వెలకట్టలేనిదని, మీతో పాటు నేను గ్రామాల ప్రగతి లక్ష్యంగా నిరంతరం పని చేస్తాము అన్నారు. నాకు పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటాను అన్నారు. నేను 32 ఏళ్ల క్రితం రాజకీయంలోకి వచ్చినప్పుడు ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా అలాగే ఉన్నానని , మీ ఆలోచన బట్టి ప్రజల్లో గుర్తింపు ఉంటుంది అన్నారు. ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్‌టీపీసీ రామగుండం తెలంగాణలో ఉద్యోగులతో ఓపెన్ హౌస్ ఫోరమ్






జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీ రామగుండం తెలంగాణ ప్లాంట్లో పనిచేస్తున్న ఉద్యోగులు అధికారులతో గురువారం రాత్రి టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో యాజమాన్యం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ చందన్ కుమార్ సమంత అధ్యక్షత వహించారు. జీఎంలు, విభాగాధిపతులు, సీనియర్ అధికారులతో పాటు ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.ఫోరమ్ పూర్తిగా ఇంటరాక్టివ్‌గా సాగి, ఉద్యోగులకు పని వాతావరణం మెరుగుదల, సంస్థ సామర్థ్య వృద్ధిపై తమ సూచనలు తెలియజేసే అవకాశం కల్పించింది.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, ఉద్యోగులు స్వచ్ఛందంగా పంచుకున్న అభిప్రాయాలు, నిర్మాణాత్మక సూచనలను అభినందించారు. ఉద్యోగుల అభివృద్ధి, సంస్థ ప్రగతికి ఇటువంటి చర్చలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్‌ఆర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి కార్యదర్శి సాగర్ రాజు, ఐఎన్టీయూసీ కార్యదర్శి వేముల కృష్ణయ్య అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ నితీష్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.






## ఎన్‌టీపీసీ - టిహెచ్‌డిసి టెహ్రీ పంప్‌డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ యూనిట్ ప్రారంభం

- **85,181 మెగావాట్ల స్థాపిత సామర్థ్యానికి ఎన్టిపిసి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎన్‌టీపీసీ సంస్థ, తన అనుబంధ సంస్థ టిహెచ్‌డిసి ఇండియా ద్వారా, టెహ్రీ పంప్‌డ్ నిల్వ విద్యుత్ కేంద్రం (నాలుగు యూనిట్లలో ఒక్కొక్కటి 250 మెగావాట్లు)లోని లిలిమూడో యూనిట్ (250 మెగావాట్లు)లిలిను డిసెంబర్ 12వ తేదీ అర్ధరాత్రి నుంచే అధికారికంగా వాణిజ్య





కార్యకలాపాలకు అందుబాటులోకి వచ్చినట్లు ప్రకటించింది.అవసరమైన అన్ని పరీక్షలు, అనుమతులు పూర్తి అయిన తర్వాత ఈ యూనిట్‌ను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. దీని ఫలితంగా –టిహెచ్‌డిసి సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యం 3,657 మెగావాట్లకు పెరిగింది.ఎన్‌టీపీసీ సమూహం మొత్తం స్థాపిత, వాణిజ్య సామర్థ్యం 85,181 మెగావాట్లకు చేరుకుంది. ఉత్తరాఖండ్లోని గంగా నదిపై ఈ తెహ్రి పంపుడు స్టోరేజ్ పంపుడ్ ప్లాంట్ నిర్మించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



జఫర్ గడ్, డిసెంబర్12, అక్షరం న్యూస్ :

మండల కేంద్రానికి చెందిన రాపర్తి పెంటయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన పట్టపూరి కిరణ్ కుమార్ (అజయ్) 25 కేజీల రైస్ బ్యాగ్ శుక్రవారం మృతిని కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పెంటయ్య తాత ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నాడు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రజిత యాకయ్య, బత్తిని నరేష్,వెంకన్న,కర్ణాటక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు నల్ల మాస సందీప్ వార్డ్ మెంబరుగా గెలుపు



వంవాబవా బా బాద్ /కేసముద్రం /డిసెంబర్ 12/అక్షరం న్యూస్ :-

ఇంటికన్నె గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా 2వ వార్డు అభ్యర్థిగా గురువారం నాడు స్థానిక ఎన్నికలలో వెలువడిన ఫలితాలలో గెలుపొందినారు. నల్ల మాస సందీప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నడుపుకుంటూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశాడు ఆ సేవలు మరువకుండా వార్డ్ మెంబర్ అభ్యర్థిగా ప్రజలు ఎన్నుకున్నారు. అదేవిధంగా తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కాకుల ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సర్పంచ్ డా అల్లం రమ-నాగేశ్వర్ రావు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 12/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన లక్కాకుల ఐలయ్య ఇటీవలే మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు.వారితోపాటు లలిత,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ యాదవ్,తోట అఖిల్,భూక్యా అరుణ్,పాల ముకేష్,కాట్రేవుల హరి కృష్ణ, ఎండీ నోరొద్దిన్ సాయి,యశ్వంత్ తదితరులు ఉన్నారు.

## కుర్ణ నాగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సర్పంచ్ డా అల్లం రామ-నాగేశ్వర్ రావు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 12/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ కి చెందిన కుర్ణ నాగేష్‌లి ఇటీవలే మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రామ-నాగేశ్వర్ రావు.వారితోపాటు లలిత,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ యాదవ్,తోట అఖిల్,భూక్యా అరుణ్,పాల ముకేష్,కాట్రేవుల హరి కృష్ణ, ఎండీ నోరొద్దిన్,యశ్వంత్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీలో సబ్ స్టేషన్ మెయిన్ రోడ్డు ఓపెన్ డ్రైనేజీ పనుల ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సబ్ స్టేషన్ మెయిన్ రోడ్డు ఓపెన్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను ఎన్టీపీసీసి ఎస్ ఆర్ డీజిఎం సుధీర్ కుమార్ వరిశీలించారు. ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ గత 6 నెల క్రితం ఎన్ టి పి సి,సి ఎస్ ఆర్ నిధులతో 450 మీటర్ల రోడ్డు వేసిన విషయం తెలిసిందే రోడ్డు ప్రక్కన ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం చేయాల్సి ఉండగా డ్రైనేజ్ కోసం తవ్వుతుండగా మిషన్ భగీరథ పైప్లైన్ డ్రైనేజీలో రావడంతో రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ డ్రైనేజీ పనులను నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గత ఆరు నెలల నుండి డ్రైనేజీ పనులు నిలిపివేయడం జరిగిందని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు గురువారం రోజున తిరిగి డ్రైనేజిని మరో పక్కకు పనులు మొదలు పెట్టారనినూతన డ్రైనేజీ నిర్మాణంకు అడ్డుగా వస్తున్న 11కేవీ విద్యుత్ స్తంభాల దగ్గర ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో డీజీఎం సుధీర్ కుమార్ ఎన్పీడీసీఎల్ అధికారులకు వివరించడం జరిగిందని మడిపెల్లి మల్లేష్ తెలిపారు డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు,పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీ కి ఎన్టీపీసీ హెచ్ఆర్ ఏజీఎం, బిజయ్ కుమార్ సిక్దార్ మరియు సి ఎస్ ఆర్ అధికారులకు ఈ పనులకు సహకారం అందిస్తున్న ఎన్పీడీసీఎల్ అధికారులకు,ఒకటవ డివిజన్ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా డివిజన్ ఇంచార్జి గుర్రాల మల్లేష్ యాదవ్,ఎన్పీడీసీఎల్,లైన్ మెన్ పూర్ణ చందర్,హరీష్,తో పాటు స్థానికులు పాల్గొన్నారు


# "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్"పై ఎన్ టి పి సి ఎస్.బి.ఐ. అధికారుల ప్రచారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సైబర్ నేరాలను అరికట్టడానికి "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేర ఎన్టీపిసి ఎస్.బి.ఐ. బ్యాంకు అధికారులు శుక్రవారం బ్యాంకు ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు నుంచి సిబ్బంది ఎవరుకూడ నేరుగా ఫోన్ చేయరని, బ్యాంకు కు సంబందించిన విషయాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఓటీపి లు గొప్యంగా ఉంచుకోవాలని, ఎవరికీ షేర్ చేయవద్దని, తెలియని లింక్ లను ఓపెన్ చేయవద్దని కోరారు. ఏమైనా పొరపాటు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుల చీఫ్ మేనేజర్ లు, సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు

# అమృత్ మిత్రుల సేవలను వార్డు అధికారులు సద్వినియోగం చేసుకోవాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అమృత్ మిత్రల సేవలను వార్డు అధికారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులు , మెప్మా ఆర్ పి లు , అమృత్ మిత్రలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ స్వశక్తి మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా చేయూతనందించాలనే ఉద్దేశ్యంతో అమృత్ మిత్ర లుగా పని చేయడానికి అమృత్ ప్రాజెక్ట్ లో అవకాశం కల్పించి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ అంశం కింద రామగుండం నగర పాలక సంస్థ కు మంజూరైన రూ 1.08 కోట్లతో అమృత్ మిత్ర ల సహకారంతో వివిధ పనులు చేపట్టినట్లు వివరించారు. ఇందులో నాన్ టెక్నికల్ పనులతో పాటు టెక్నికల్ పనులు కూడా ఉన్నాయని అన్నారు . ఆయా సాంకేతిక అంశాలలో స్వశక్తి మహిళలకు నాక్ ద్వారా శిక్షణ కూడా ఇప్పించి వారి సేవలను ఉపయోగించుకునేందుకు నగర పాలక సంస్థ సిద్దంగా ఉందని అన్నారు. నల్లా బిల్లుల వసూలు , మొక్కలు నాటి సంరక్షించడం , నీటి శుద్దత పరీక్షించడం , ఉద్యానవనాలు , వాటర్ ట్యాంకుల ఆవరణ శుభ్రం చేయించడం , పట్టణ ప్రకృతి వనల నిర్వహణ, తోటమాలి , తదితర పనుల్లో అమృత్ మిత్రల సేవలను వార్డు అధికారులు ఉపయోగించుకోవాలని అన్నారు. పని చేసిన గంటల ఆధారంగా అమృత్ మిత్రలకు బిల్లు చెల్లించడం జరుగుతుందని అన్నారు. నల్లా పైపుల లీకేజీ మరమ్మత్తు పనుల్లో కూడా స్వశక్తి మహిళలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా అమృత్ మిత్ర ప్రాజెక్ట్ గురించి పవర్ పాయింట్ ప్రెజె%శీ%టేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్. ఇ. గురువీర , ఇ ఇ. పి వి . రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , డి ఇ షాభాజ్ , ఎ. ఇ. తేజస్విని , మెప్మా డి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , శమంత తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ తలైపల్లి ఎన్‌టిపిసి

# బొగ్గు గని భద్రతను స్వీకరించిన సీఐఎస్ఎఫ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌గఢ్‌లో ఉన్న ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో ప్రారంభమైన తలైపల్లి బొగ్గు మైనింగ్ ప్రాజెక్ట్ భద్రతా బాధ్యతలను కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) గురువారం అధికారికంగా స్వీకరించింది. ఈ స్వీకరణతో దేశవ్యాప్తంగా సీఐఎస్ఎఫ్ 362 సంస్థలకు తన సేవలను విస్తరిస్తోంది. గతంలో సింగరేణి బొగ్గు గనులు కూడా సిఐఎస్ఎఫ్ భద్రత లోకి వచ్చాయి.ఈ గనిని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ భద్రతా సమీక్ష తర్వాత సీఐఎస్ఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చింది. గని భద్రత కోసం మొత్తం 265 మంది సాయుధ కమాండోలను కేటాయించగా, వారిలో 101 మంది ఇప్పటికే తొలి దశలో విధుల్లో చేరారు. గని కార్యకలాపాల విస్తరణననుసరించి మిగతా సిబ్బంది విడతల వారీగా మోహరించనున్నారు.

### సీఐఎస్ఎఫ్ అధికారుల వివరాల ప్రకారం

ఈ ప్రాంతం చాలా ఏళ్లుగా వామపక్ష తీవ్రవాద ప్రభావిత మండలంగా ఉండటంతో పాటు, భారీ స్థాయి గనుల కార్యకలాపాలు జరుగుతుండటం వల్ల బలమైన



భద్రతా వ్యవస్థ అవసరమైంది. సీఐఎస్ఎఫ్ ప్రవేశంతో 24 గంటల ప్రత్యేక రక్షణ వలయం ఏర్పడి, సిబ్బంది, పరికరాలు, విలువైన ఆస్తులకు పూర్తి రక్షణ లభిస్తుంది. అక్రమ తవ్వకాలు, దొంగతనాలు, కీలక వస్తువుల రవాణాలో ఉన్న ప్రమాదాలు తగ్గుతాయి. జిల్లా అధికారులతో సమన్వయం మరింత మెరుగై మొత్తం ప్రాంత భద్రతా పరిసరాలూ బలోపేతం అవుతాయి అని పేర్కొన్నారు.గురువారం ఎన్‌టిపిసి అధికారులు గని భద్రతా బాధ్యతలను అధికారికంగా సీఐఎస్ఎఫ్‌కు అప్పగించారు.ఎనర్జీ రంగంలో తలైపల్లి గని ప్రాధాన్యంఎన్‌టిపిసి లారా సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గును సరఫరా చేసే ప్రధాన వనరుల్లో తలైపల్లి గని ప్రధానమైనది. ప్రస్తుతం ఈ గని సంవత్సరానికి కోట్ల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తోంది.దీంతో అనేక రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాకు ఇది కీలకంగా మారింది.అలాగే దేశం ఇంధన స్వయంపూర్ణత లక్ష్యాలను సాధించడంలో కూడా ఈ గని ప్రముఖ పాత్ర పోషిస్తోంది.భవిష్యత్తులో ఎన్‌టిపిసి బొగ్గు ఉత్పత్తి విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా తలైపల్లి గని కీలక కేంద్రంగా నిలుస్తోంది.సీఐఎస్ఎఫ్ దేశ భద్రతా వ్యవస్థలో పాత్రపార్లమెంట్ భవనం, విమానాశ్రయాలు, చమురు శుద్ధి కర్మాగారాలు, జలవిద్యుత్ కేంద్రాలు, సరిహద్దు ప్రాంతాల కీలక సంస్థలు వంటి అత్యంత సున్నితమైన ప్రదేశాలను సీఐఎస్ఎఫ్ కాపలా కాస్తూ వస్తోంది.ఇటీవల ఉరి ప్రాంతంలోని జలవిద్యుత్ కేంద్రంపై జరిగిన దాడి ప్రయత్నాన్ని కూడా సీఐఎస్ఎఫ్ సమర్థంగా అడ్డుకుంది. ఈ ఘటనలో తమ సిబ్బందికి ప్రశంసలు లభించాయి.

# పోలింగ్ సిబ్బందికి నిబంధనల ప్రకారం గౌరవ వేతనం చెల్లించడమే కాదు కనీస సౌకర్యాలతో పాటు రవాణా సౌకర్యం కల్పించే పూర్తి బాధ్యత అధికారులదే

- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్
- అర్ధరాత్రి వరకు సాగిన కౌంటింగ్ ముగిశాక ఇంటికి వెళ్లడానికి రవాణా సౌకర్యాలు లేక నానా అవస్థలు పడ్డ పోలింగ్ సిబ్బంది
- నిబంధనలు ప్రకారం కాకుండా తక్కువ గౌరవ వేతనం ఇచ్చిన అధికారులు,ఇదేంటని ప్రశ్నించినా పట్టించుకోని వైనం
- ఆడిట్ లేని సొమ్ము కు కూడా కొర్రీలు ఎందుకు
- ఎలక్షన్ మరుసటి రోజు ఆన్ డ్యూటీ గా పరిగణించని అధికారులు. విధిలేక సెలవుల్లో సిబ్బంది
- విధి నిర్వహణలో ఆలస్యాన్ని కూడా సహించని అధికారుల ఈ బాధ్యత, పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించడంలో ఎటు పోయిందని ప్రశ్న
- అధికారుల ఈ తీరును విమర్శిస్తూ,అసహనం వ్యక్తం చేస్తున్న పోలింగ్ సిబ్బంది



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 12/అక్షరం న్యూస్ :-గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి నిబంధనల ప్రకారం గౌరవ వేతనం చెల్లించాలని,అలాగే ఎన్నికల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, కౌంటింగ్ ముగిసాక సిబ్బంది ఇంటికి చేరుకోవడానికి కావలసిన రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనని, అంతేకాదు మరుసటి రోజును ఆన్ డ్యూటీ గా పరిగణించాలని అందుకు తగినట్లుగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సిబ్బంది ఎదుర్కొంటున్న ఈ సమస్యల పట్ల అధికారుల తీరును నిరసిస్తూ కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో ప్రాథమికోన్నత పాఠశాల అర్పనపల్లి యందు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొంటున్న రిటర్నింగ్ ఆఫీసర్లకి 3500, ప్రిసైడింగ్ ఆఫీసర్లకి 2500, పోలింగ్ ఆఫీసర్లకి 1300 ఇవ్వాలని నిబంధనలను ఉన్నప్పటికీ వీరికి భోజనం వసతి కల్పించామనే సాకుతో రిటర్నింగ్ ఆఫీసర్లకు, ప్రిసైడింగ్ ఆఫీసర్లకి 2000, పోలింగ్ ఆఫీసర్ కు 800 ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారని, వెంటనే ప్రశ్నిస్తే అధికారుల నుంచి తగిన స్పందనలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆ పోలింగ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు.



కానీ జనగాం జిల్లాలో భోజనం పెట్టినప్పటికీ నిబంధన ప్రకారమే వారు గౌరవ వేతనం చెల్లించారని గుర్తు చేశారు. ఆడిట్ లేని సొమ్ము కు కూడా అధికారుల అభ్యంతరాలు ఏంటో అర్థం కావట్లేదని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. చాలా ఎన్నికల కేంద్రాల్లో రాత్రి రెండు గంటల వరకు కూడా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగిందనే విషయం అందరికీ తెలిసిందేనని, ఆ సమయం వరకు అక్కడే ఉన్న పోలింగ్ సిబ్బంది తమ ఇంటికి వెళ్లడానికి రవాణా సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడ్డారని, అధికారులు కనీసం రవాణా సౌకర్యం కూడా కల్పించలేదని,బాధ్యతారహితంగా వ్యవహరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సజావుగా సాగేలా చూడడం మాత్రమే వారి బాధ్యత కాదని, పోలింగ్ సిబ్బంది యొక్క సంక్షేమం కూడా వారి బాధ్యతే అనే విషయం వారు గుర్తించాలని కోరారు. అర్ధరాత్రి రెండు గంటలు దాటిన తర్వాత ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆరోజు పాఠశాలకు ఎలా హాజరవుతారని ప్రశ్నించారు?. జగిత్యాల ములుగు,వరంగల్, పెద్ద పెల్లి లాంటి కొన్ని జిల్లాలలో ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించారని, మన మహబూబాబాద్ తో పాటు చాలా జిల్లాలలో ఈ సౌకర్యం ఎందుకు కల్పించలేదో అధికారులే వివరించాలన్నారు.శిక్షణ కార్యక్రమాలకు ఆలస్యంగా వస్తే పెన్నుతో కొరడా ఝులిపించి భయభ్రాంతులకు గురి చేసే అధికారులు, పోలింగ్ సిబ్బంది యొక్క ఇబ్బందులను మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, భూక్య శ్రీను,సురేష్ కుమార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన లేని నగరంగా రామగుండంను తీర్చిదిద్దాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భిక్షాటన లేని నగరం గా రామగుండం ను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు . స్మైల్ ప్రాజెక్ట్ ( సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిడ్యువల్స్ ఫర్ లైవ్లిహుడ్ ఎంటర్ ప్రైజెస్ ) నిర్వాహక సంస్థ శ్రీ వినాయక విమెన్ ( అర్బన్ ) త్రిఫ్ట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ %ఽ% సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా అమలవుతున్న ఈ ప్రాజెక్ట్ లో భాగంగా యాచక వృత్తిలో ఉన్న వారిని గుర్తించి పునరావాసం కల్పించడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ మెప్మా ఆద్వర్యంలో గోదావరి ఖని తిలక్ నగర్ డౌన్ లో స్మైల్ ప్రాజెక్ట్ పునారావాస కేంద్రం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంలో ఉచిత వసతి , మూడు పూటలా ఉచిత భోజనం , ఆసక్తి ఉన్న వారికి వివిధ అంశాలలో శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతున్నదని అన్నారు. వికలాంగులు , అనాధలు, నిరాదరణకు గురైన వారు యాచక వృత్తిలో ఉన్నట్లు గమనిస్తే నేరుగా పునరావాస కేంద్రం లో చేర్పించడం , వీలు కాని పక్షంలో కేంద్ర నిర్వాహకుల ఫోన్ నెంబర్లు : 7013584588 , 8639717597 కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , కమ్యూనిటి ఆర్గనైజర్ ఊర్మిళ , రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు , స్మైల్ పునరావాస కేంద్ర నిర్వాహకురాలు నూనె లతా మోహన్ , నిర్వాహకులు శరత్ మోహన్ , మమత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ ప్రారంభం

- **హాజరైన జిల్లా చర్జ్ సునీత కుంచాల**




పెద్దపల్లి ప్రతినిధి డిసెంబరు 12 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ సహాయం ప్రజలకు మరింత చేరువ కావడానికి జిల్లా జడ్జి శ్రీమతి సునీత కుంచాల గారు లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఆసుపత్రి సేవలు, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై స్వయంగా సమీక్ష నిర్వహించి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను నేడు జిల్లా జడ్జి శ్రీమతి సునీత కుంచాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఆమెతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన న్యాయ సహాయం, వారి హక్కులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. న్యాయ సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతో ఈ డెస్క్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా జడ్జి పేర్కొన్నారు. తదనంతరం ఆమె ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సిబ్బంది విధుల నిర్వహణ, శుభ్రత, ఔషధాల లభ్యత వంటి అంశాలను పరిశీలించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై అప్పటికే వచ్చిన అభిప్రాయాలను కూడా సూపరింటెండెంట్ గారిని అడిగి తెలుసుకున్నారు. "ప్రజలు ధైర్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలి. వైద్య సేవలతో పాటు ప్రజలకు న్యాయ పరమైన సహాయం కూడా ఇక్కడి నుంచే అందుబాటులో ఉండడం??పాజిటివ్ అడుగు" అని జిల్లా జడ్జి గారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా అధికారులు పాల్గొన్నారు.

## మీ ఓటే ప్రశ్నించే గొంతుక కావాలి

- **ధనపురి సాగర్.**



సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా), డిసెంబర్ 12, అక్షరం న్యూస్.

హమ్ స్వచ్ఛంద సంస్థ, కరీంనగర్ ఆధ్వర్యంలో,నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి! కాని డబ్బుకు ప్రలోబపడి కాదు మీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుక కావాలి! అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను సుల్తానాబాద్ లో నీ శ్రీ వాణి డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ వాల్ పోస్టర్ ను గర్రేపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో అంటించి అక్కడి ప్రజలకు ఓటు విలువను తెలియ చేశామని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదనీ,దానిని ప్రతి ఒక్క ఓటర్, ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, ప్రిన్సిపల్ కమలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపకులు సంతోష్ సర్, రజిత , శ్రీనివాస్ , సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్‌పై చిన్నారులకు అవగాహన సదస్సు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కృష్ణవేణి విద్యాసంస్థల పరిధిలో శుక్రవారం కూరగాయల మార్కెట్ అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక మార్కెట్‌ను మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కటింగ్ ద్వారా ప్రారంభించారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు కూరగాయల మార్కెట్ ఎలా పనిచేస్తుందో ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఇందుకోసం పాఠశాల రంగురంగుల వాతావరణంతో నిజమైన మార్కెట్‌ను పోలినట్లుగా రూపొందించింది. చిన్నారులు తమతమ ముచ్చటైన వేషాధారణలో కొనుగోలుదారులు, అమ్మకందారులుగా మార్చుకుని సరదాగాఅయితే నేర్చుకునే రీతిలోకూరగాయలను సరసమైన ధరలకు విక్రయిస్తూ అందరి దృష్టిని



ఆకర్షించారు. కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి అనుభవాత్మక కార్యక్రమాలు చిన్నారుల్లో సామాజిక అవగాహన, గణాంకాలు, సంభాషణా నైపుణ్యాలు ప్రకృతిగానే పెంచుతాయి. మా సంస్థ ఎల్లప్పుడూ ఇలాంటి సృజనాత్మక బోధనా పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తుంది" అని తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున తల్లిదండ్రులు హాజరై పిల్లల సృజనాత్మకతను ఆస్వాదించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ అభినందించారు. చిన్నారుల విద్యలో పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జీవితంలో ఉపయోగపడే అనుభవాలను అందించడం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం మరోసారి రుజువు చేసింది.

### అంతర్గం మండలం లోనీ గ్రామాల్లో ప్రజలు,

# గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం

- **ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన చేయవలసిన పనులు %ఽ% చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం



ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకుగాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అంతర్గా%శీ% ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్..

- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.గ్రామ సమస్యలకు పరిష్కారం చూపెట్టండి.**
- **పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.**
- **గెలిచినా,ఓడినా ప్రజల మధ్యే ఉంటున్నా...సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..**



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 12/అక్షర న్యూస్: జమ్మికుంట మండలం నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూపనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని,గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన



అభ్యర్థి ప్రదీప్-మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ,భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగారం గ్రామంలోనీ అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని,హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం,ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని,స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609